# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 06 మార్చి, 2026 | పేజీలు :08


## బీద, మధ్యతరగతి ప్రజలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



మెయిన్‌లో

# ఆర్ఎస్ బ్రదర్స్ నిజామాబాద్‌లో సరికొత్త షోరూం శుభారంభం





మెయిన్‌లో

సందడి చేసిన హీరోయిన్ నిధి అగర్వాల్, సెల్ఫీల కోసం ఎగబడ్డ అభిమానులు, 18వ షోరూం నిజామాబాద్‌లో, ప్రారంభించడం సంతోషం, ప్రఖ్యాత నటి నిధి అగర్వాల్

### ఇండియన్ ఎయిర్ ఫోర్స్, అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలను

## సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు అవకాశాన్ని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ,అగ్నివీర్ లో ఉద్యోగం ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారు రెండు రకాల నోటిఫికేషన్ విడుదల చేశారు అని మొదటిదిఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా ఉన్న అభ్యర్థులకు ఈనెల 9వ తేదీన గుంటూరులో జరిగే అగ్ని వీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2026 నకు సంబంధిత, అవసరమైన పత్రాలు తీసుకువెళ్లి ర్యాలీలో నేరుగా పాల్గొనే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు.మరొక నోటిఫికేషన్ అగ్ని వీర్ వాయునందు అవివాహిత అభ్యర్థులు 2027 రిక్రూట్మెంట్ కోసం 22 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు మాత్రమే సంబంధిత ఉద్యోగాల కోసం మార్చి 10 లోపల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ వెబ్సైట్ ద్వారా లాగ్ ఇన్ అయి ఈనెల 10వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ,రెండు నోటిఫికేషన్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్హత అని ఇతర వివరాలకు అగ్నివీర్ వాయు వెబ్సైట్ లేదా ఈ కింది మాధ్యమాల ద్వారా సంప్రదించవచ్చు https://iafrecruitment.edcil.co.in లేదా https://agnipathvayu.cdac.in క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పూర్తి సమాచారం పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు

## ఎమ్మెల్యేకు ఇష్టంలేదు: ఎంపి అర్వింద్

**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సమీపంలో కేంద్రం మంజూరు చేసిన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు జగిత్యాల ఎమ్మెల్యేకు ఇష్టంలేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కమల నిలయంలో గురువారం ఎంపీ అర్వింద్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కమార్ డాక్టర్ అని ఒక డాక్టర్ అదే వృత్తి చేసుకోవాలని మాకు రాజకీయాలు నెర్పవద్దన్నారు. కేంద్రీయ విద్యాలయంకు ఐదు ఎకరాల స్థలం సరిపోదని 10 ఎకరాల స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. జగిత్యాలలో రాజకీయాన్ని కొందరు చిల్లర చేస్తున్నారని అలాంటి వారికి నా డ్రైవర్ కూడా భయపడరన్నారు. బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ అయిన వారిని ఆరేళ్ల తర్వాత కూడా పార్టీలోకి తీసుకునేందుకు ఆలోచిస్తామన్నారు. బీఆర్ఎస్ నుండి శ్రావణి రాజీనామా చేసి బీజేపీలోకి వచ్చిందని మహిళను చూసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేర్చుకోవాలని హితవు పలికారు. జగిత్యాల ప్రాంతానికి కేంద్రీయ విద్యాలయం వస్తే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే భవిష్యత్‌లో బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయని, చేరితే మంచిదని, చేరకపోతే చాలా సంతోషమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, శ్రావణి, కొక్కు గంగాధర్, బీజేపీ నాయకులు ఆముద రాజు, నలువాల తిరుపతి తదితరులు ఉన్నారు.




## సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పండరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి ప్రభావిత గ్రామమైన జనగామ అభివృద్ధిపై యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని, స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఆవుల తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మరియు గ్రామ నాయకులు మాట్లాడుతూ సింగరేణి కంపెనీ కోసం జనగామ గ్రామ ప్రజలు తమ భూములను త్యాగం చేశారని, కానీ నేడు అభివృద్ధి విషయంలో గ్రామం ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మూతపడిన ప్లాంట్‌ను పునరుద్ధరించాలనీ, ఊర చెరువు కట్ట వెడల్పు చేసి, మెటల్ రోడ్డు, క్రీడలు & ఆరోగ్యం క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలనీ, ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మట్టి పోసి చదును చేయాలనీ, ఆధ్యాత్మికం & సామాజికం: దోబీ ఘాట్ మరియు ఎల్లమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలనీ, స్మశాన వాటికలో షెడ్ నిర్మాణం చేపట్టాలనీ, మహిళా మహిళా సంఘ భవనం కోసం సింగరేణి



స్థలాన్ని కేటాయించాలనీ,విద్యుత్ గ్రామంలో పాత సోలార్ లైట్లకు మరమ్మతులు చేసి, కొత్త లైట్లను ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, మహేందర్, నేత, ఊదరి రవీందర్, సదన్ కుమార్, రాజయ్య, డాక్టర్ చక్రపాణి, తిరుపతి, తిరుపతి, రవితేజ, జనగామ సంతోష్, పాల్గొన్నారు.

# త్వరలో వి-హబ్ ప్రారంభం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : రంగంపల్లి లో నూతనంగా నిర్మించిన వీహబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం పెద్దపల్లి మండలం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీహబ్ కేంద్రం ను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ వీహబ్ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వీహబ్ నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ కూడా వచ్చిందని అన్నారు.వీహబ్ కేంద్రం ద్వారా జిల్లాలోని వివిధ మహిళలకు వ్యాపార రంగంలో అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. వీహబ్ కేంద్రం ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ గ్రామ శివారులోని పోతారం బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.పోతారం గ్రామానికి చెందిన బత్తుల సదయ్య అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటుతుండగా గోదావరిఖని నుండి కోటంచ జాతరకు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.కారు బైకును ఢీకొట్టడంతో బైక్ పైన ఉన్న సదయ్య రోడ్డుపైన పడిపోయాడు.తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని 108 అంబులెన్సులో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు.

## న్యాయవాదును అవమాన పరిచిన సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం లో పోలీసు రాజ్యం నడుస్తుందని, న్యాయరక్షన కోసం పనిచేసే న్యాయవాదులకే రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటనీ,న్యాయవాదును అవమాన పరిచి బెదిరించిన గోదావరిఖని వన్ టౌన్ సి.ఐని వెంటనే సస్పెండ్ చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. న్యాయవాదులను అవమాన పరిచిన గోదావరిఖని వన్ టౌన్ సిఐని సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక న్యాయవాదులు రిలే నిరహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్ష లకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకే రక్షణ లేదన్నారు.న్యాయవాదులను అవమాన పర్చడం బెదిరించడం ఇలాంటి సందర్భం పునరావృతం కాకుండా ఉండాలనీ, ఈ సంఘటనలపై పోలీసు యాత్రాగం పాలకులు స్పందించక పోవడం దుర్మార్గం అన్నారు. గత 20



రోజులుగా న్యాయవాదులు తమకు అవమానం జరిగిందని వెంటనే సిఐ సస్పెన్షన్ చేయాలనీ నిరసన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఎమి పట్టనట్లు వ్యవరించడం ఎంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే భాధ్యత తీసుకుని న్యాయవాదులకు క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు.ఈ రిలే దీక్షల్లో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోటం సతీష్ ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్ కమిటీ సభ్యులతో పాటు పలువురు న్యాయవాదులు, బీ.ఆర్ ఎస్ నాయకులు నారాయణదాస్ మారుతి, బుర్ర వెంకటేష్,బాను చందర్, రిలే నిరహార దీక్షలు చేపట్టారు.

## లివర్ సమస్యతో బాధపడుతున్న సహస్రకు 10వేల ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 34వ వార్డుకు చెందిన 10 సంవత్సరాల సహస్ర గత కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతుంది, విషయం తెలుసుకున్న 26వ వార్డ్ కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ తన వంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఉదార గుణాన్ని చాటారు. గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ తో కలిసి అంబటి సహస్ర తండ్రి వేణుకు అందజేశారు. సందర్భంగా సహస్ర కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. సహస్ర హైదరాబాద్ లోని రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈయన వెంట నెల్లుట్ల వేణు, ముజీబ్,నెల్లుట్ల శ్రీకాంత్ , వెంకటేష్,, ఫయాజ్, నాయిమ్, షాదబ్, అన్నారపు తేజ, నెల్లుట్ల రాహుల్, అరుణ్, ఉన్నారు.

## తోటి కార్మికుడి కుటుంబానికి రూ.30 వేల సాయం

ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణానికి చెందిన పెయింటర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్, పీటీపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. యూనియన్ సభ్యులు కలిసి రూ.30,000 నగదును ఆయన భార్య బుర్ర కవితకు అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు చేయించుకోవాలని సూచించారు. లేబర్ కార్డు ఉన్న కార్మికుడు సాధారణ మరణం సంభవిస్తే ప్రభుత్వం ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సాయం అందుతుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇన్సూరెన్స్ సేవలను



ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్, కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు ఇంచార్జ్ బుర్ర మహేందర్ గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు ఖాతా వినయ్, ఓడల రాకేష్, క్యాషియర్ మాతంగి శ్రావణ్, ప్రధాన కార్యదర్శి బిజనపల్లి మనోహర్, రైటర్ చౌదరి శివకుమార్, పొన్నాల వినయ్, బజరంగ్ తడాస్,జనగాం సంపత్, బోయిని రామచందర్, జనగాం రమేష్, జనగాం నరసింహులు, షేక్ సోను,మారంపల్లి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా: ఇరువురికి తీవ్ర గాయాలు, 108లో తరలింపు

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కాల్వపల్లికి వివాహ కార్యక్రమానికి వెళుతుండగా అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సందరెల్లి సమీపంలో పామ్ ఆయిల్ తోట మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాబడ్డ సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటనలో పరుశగట్టు(28)ముంజం దేవేందర్ (31)పరుశగట్టుకు తలకు తీవ్ర గాయాలు కాగా దేవేందర్ కు కుడి చేయి విరిగినది. పొలంలో పనిచేస్తున్న రైతులు గమనించి 108 సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వారిరువురిని మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది అయినా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ పైలట్ హబీబ్ అహ్మదులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహాజనులకు గజ్జల డప్పుల వితరణ

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: డప్పుకొట్టుకునే కళాకారులకు ఇరవై వేల విలువ చేసే గజ్జెల డప్పులను తన తండ్రి కీర్తిశేషులు పెంజర్ల రాములు జ్ఞాపకార్థం మాజీ ఉపసర్పంచ్ దుర్గాట్రేడర్స్ వ్యవస్థాపకుడు పెంజర్ల దేవయ్య వితరణ చేశారు.గురువారం ఆయన వాణి జ్యస్థలం వద్ద ఇరవైనాలుగు డప్పులను అందించి తన ఉదారత చాటుకున్నారు.తమ గ్రామంలో పేదలకు ఎలాంటి కష్టాలను తన దృష్టికి తీసుకువచ్చినా స్పందించే మానవత్వం ఉన్న మంచి మనిషి దేవయ్యను కొనియాడారు.ఇది రెండోసారిగా డప్పులను అందించామని మీడియాతో తెలిపారు.తనకుటుంబం బాగుండాలని వారికి ఎల్లవేళల తనతండ్రి ఆశీస్సులతో పాటు మా అండదండలు కూడా ఉంటాయని గొల్లపల్లికి చెందిన మాదిగ సోదరులు అందె సామేలుతో పాటుగా ఇరవైమంది మహజన సోదరులున్నారు.

## ఇసుకను పంపిణీ చేయకపోతే దర్నాకు దిగుతాం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ఇసుకను పంపిణీ చేయకపోతే దర్నాకు దిగుతామని అధికారులను ఉద్దేశించి గొల్లపల్లి సర్పంచ్ కొండరమేష్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మీడియా ప్రకటన విడుదల చేశారు. సర్పంచుల మాటలను అధికారులు ఖాతరు చేయడం లేదని ఇసుకలేక ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం ఆగిపోయాయన్నారు. ప్రభుత్వ భవనాలు ప్రైవేటుగా నిర్మించుకునే వారి పనులు ఆగిపోయాయని తెలిపారు. గత నెలరోజులుగా ఇండ్లనిర్మాణం, లబ్దిదారులు, కాంట్రాక్టర్లు ప్రైవేటు ఇండ్ల యజమానులు లబోదిబోమంటున్నారని పేర్కొన్నారు. ఇసుకను మూడువేల నుండి నాలుగువేల వరకు ప్రైవేటుగా అమ్ముకుంటున్నారని అధిక దరలకు విక్రయిస్తే దర్నాచేస్తామని సర్పంచ్ కొండరమేష్ అన్నారు.

## 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ

ప్రజాపక్షం/పెద్దపల్లి : మార్చి 6 నుంచి 15 వరకు గ్రామాలు, అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల కార్యాచరణ అమలు పై జిల్లా అధికారులతో జిల్లా డిసిపి రాం రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని,ఇందులో భాగంగా ముందస్తుగా మార్చి 6 నుంచి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ,ఫైల్ క్లియరెన్స్ అంశాల పై ప్రాధాన్యతతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీన్ని పై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని,ఉదయం



డివిల్ పిఒ, ఎంపిఒ,పంచాయతీ కార్యదర్శుల,మున్సిపల్ కమిషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డు పై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ పారిశుధ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలం లోని భూపతిపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు విద్యార్థులకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని తరగతి ఉపాధ్యాయులు వేణుగోపాల్,వంశీధర్ రావు ల పర్యవేక్షణ లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశం లో సర్పంచ్ గుర్రం భావన మరియు గుర్రం మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి లో మంచి మార్కులు పొందేలా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. సమావేశం లో పాల్గొన్న నాయకులు మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్ ,పాక్స్ మాజీ చైర్మన్ ముత్యంరెడ్డి,మాజీ ఎస్ఎంసి చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, గుర్రం మహేందర్ మరియు ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సరోజన,వంశీధర్ రావు కమురుద్దీన్ తదితరులు మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, ముందు రానున్న కాలేజీ చదువులు ట్రిపుల్ ఐటీ, ఎడ్యుకేషనల్ ట్రస్టుల్లో మరియు కార్పొరేట్ కాలేజీల్లో సీట్స్ సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చివరగా 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ వారికి బోధించిన అంశాలను గుర్తు చేసుకునే విధంగా ఉండే మెమెంటో లతో ఘనంగా సన్మానించారు.

# గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత తాగునీరుకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు అవగాహన కార్యక్రమంలో గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పని చేసి విజయ వంతం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లా డుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్లులు వారి బాధ్యతలు నిర్వర్తించాలంటే గ్రామ ప్రజల సహకారం ముఖ్యమైంది అని, గ్రామాల్లో పచ్చ దనం పరిశుభ్రత త్రాగునీరు వీధి దీపాలు తదితర ముఖ్య వసతులు సక్రమంగా అందించే విధంగా ప్రజా ప్రతినిధులు ప్రాధాన్యం ఇచ్చి ప్రణాళిబద్ధంగా సక్ర మంగా నిర్వహణ జరుగుతుందా లేదో చూడాలని వారు అన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా త్రాగునీటి వృధాను అరికట్టాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో డంపింగ్ యార్డ్ నిర్వహణ పటిష్టంగా అమలు చేయాలని గ్రామంలో చెత్త సేకరణలో తడి పొడి చెత్త వేరుగా చేసి ప్రజల నుండి సేకరించాలని అన్నారు. తద్వారా గ్రామంలో



కంపోస్టు ఎరువు తయారు అవుతుంది. ఈ కార్యక్ర మంలో జగిత్యాల అర్బన్ ఎంపీఓ వాసవి, సూపరిం డెంట్ శ్రీనివాస్, పిఆర్ ఎఈ విజయ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఈ వినయ్, హౌసింగ్ ఎఈ భార్గవ్, సర్పంచులు సురేందర్, మహేష్, గంగాధర్, పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారం లో గురువారం నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ ఎన్ హెచ్ 563 రోడ్డు విస్తరణ భూసేకరణ లో భాగంగా భూములు కోల్పోతున్న రైతుల యొక్క సందేహాలు తీర్చారు.ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్ విజయ్, తహసిల్దార్ వసంత, ఆర్ఐ తిరు పతి, జీపివోప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/మల్యాల :** ప్రమాదవశాత్తు బావి లో పడి ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన గురువారం జగిత్యాల జిల్లా మల్యాల లో జరిగింది.మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండల కేంద్రానికి చెందిన గూడూరు రాజేశ్వరి (71) కాల్యకృత్యాల కోసం మధ్యాహ్నం తన ఇంటి నుండి బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడినట్లు వివరించారు.ఈతరాక పోవడం తో ఊపిరి ఆడక చని పోయినట్లు మృతురాలి కూతురు కర్రెలత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమావేశం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంపై సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో గురు వారం ఎంపిడివో సలీం, తహశీల్దార్ వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, పం చాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## మహిళా ఆరోగ్యానికి వంద రోజుల హెల్త్ మిషన్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** మహిళల ఆరో గ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చిందని వంద రోజుల్లో ప్రత్యేక హెల్త్ మిషన్ క్యాక్ర మాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుత న్నామని జగిత్యాల జిల్లా వైద్యాధికారి గుజ్జుల సుజాత పేర్కొన్నారు. వంద రోజుల ప్రత్యేక కార్య క్రమాల అమలుపై గురువారం వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మార్చి6 నుండి జూన్ 9 వరకు నాలుగు దశలుగా ప్రత్యేక క్యాక్ర మాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మహిళలకు 30 రకాల రోగ నిర్ధారణ పరీక్షలను వైద్యుల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు నరేంద్ర, రాజేందర్ రెడ్డి, రవీందర్, భూమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## పిఎం – సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్ర వాల్ పిలుపు నిచ్చారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్




మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో (తెలంగాణ స్టేట్ రేనేవ బుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) ఆధ్వ ర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరి ధిలో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవ చ్చని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య, డీఓ మునీందర్ రెడ్డి, ఏడీఓ లక్ష్మీ కాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన భార్గవికి కేటీఆర్ పెళ్లి కానుక

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని 12వ వార్డు జ్యోతి నగర్ కు చెందిన భార్గవి వివా హానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పంపిన వివాహ కానుకను భార్గవి కి పురపాలక సంఘం అధ్యక్షు రాలు జిందం కళ చక్రపాణి అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి మేనమామ సంరక్షణలో ఒక అక్క ఒక తమ్ము డితో కలిసి పెరిగిన భార్గవి వివాహం ఈనెల 12వ తేదీన జరగనుందని వారి కుటుంబ పరిస్థితి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి భార్గవివాహానికి 50 వేల రూపాయల నగదును కాబోయే వధూవరులకు కొత్త బట్టలను వివాహ కానుకగా పంపించారన్నారు. ఇలాంటి నిరుపేదలకు ఒక అన్నగా అండగా నిలుస్తు న్నారన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ వంటి సామాజిక కార్యక్ర మాల ద్వారా ఇలా వివిధ సందర్భాలలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమందికి మార్గద



ర్శకులుగా నిలుస్తున్నారన్నారు.ఈ సందర్భంగా భార్గవి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, కౌన్సిలర్ సభ్యులు బూర బాలమల్లు, మొగిలి నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు సత్తార్,మ్యాన రవి, వీరగొని శ్రీనివాస్, పాతూరి రాజిరెడ్డి, ప్రభుదాసు, అన్నవేని బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఠాణాను తనిఖీచేసిన నరసింహుడు

**ప్రజాపక్షం/ధర్మపురి :** పోలీసు ఠాణా అనగానే ఏ నేరస్తుడో కూనీకోరో బాధి తుడో వస్తూవుంటారు కానీ సాక్షాత్తు ఆ దేవదేవుడే తన చతురంగ బలంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసు అధికారులు, సిబ్బందితో పూజలు అందుకోవడం రాష్ట్రంలో మరెక్కడాలేనివిధంగా కేవలం జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షే త్రంలో మాత్రమే ఏటా స్వామివారి బ్రహ్మోత్స



వాల సందర్భంగా జరుగుతోంది ఈ అపురూప ఘట్టం కోసం పోలీసు కుటుంబాలు, స్థానికప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. బ్రహ్మోత్సవాలలో లక్ష్మీ సహేత (యోగ,ఉగ్ర) నృసింహస్వామి కళ్యాణానంతరం జలవి హారం చేసి లోకంలో శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం దక్షిణ దిగ్యాత్రకై గురువారం బయలుదేరారు. దీనిలో భాగంగా పట్టణానికి దక్షిణాన ఉన్న పోలీసు ఠాణాను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు కుటుంబాల మహిళలు, సిబ్బంది మంగళహారతులతో స్వాగతం పలు కకగా జగిత్యాల డీఎస్పి రఘుచందర్, ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి, ఎస్ఐలు గురుక మహేష్,మిర్యాల రవీందర్, పులిచెర్ల ఉదయ్ కుమార్ తదితర పోలీసు అధికారులు స్వామివారి సేవాపల్లకిని స్వయంగా భూజాలపై మోసుకుంటూ ఠాణాకు తీసుకు వచ్చారు. ఠాణా ఆవరణలో ప్రత్యేక పూలాంకరణ చేసిన వేదిక వద్దకు తోడ్కోనివచ్చారు. దేవస్థానం వేదపండి తులు అర్చకులు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అంతకుముందకు దేవస్థానం నుండి స్వామివారి సేవలను డీఎస్పి, సీఐ,ఎస్ఐలు సిబ్బంది స్వయంగా స్వామివారల పల్లకీ సేవలను మోసుకుంటూ స్టేషన్ కు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంక టాల శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కు రవీం దర్, మున్సి పల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ,ఆలయ మాజీ చైర్మన్ ఎస్.దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ అభివృద్ధి పనులకోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ద్వారా రూ.30 లక్షల నిధులు మంజూరు అయినట్లు మున్సిపల్ కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్ట ణంలోని మెయిన్ రోడ్డులో ఇళ్ల మీదుగా వెళుతున్న 11 కేవీ విద్యుత్తు వైర్లను మార్చడానికి రూ.10 లక్షలు,శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం సంపులోకి నీరు నింపడానికి బ్రహ్మగుండం నుండి నీటి పంపింగ్ కోసం రూ.8 లక్షలు, ధర్మపురికి ఇటీవల డిగ్రీ కాలేజీ మంజూరు కాగా కాలేజీకి సంబంధించిన గదుల మర మ్మతుల కోసం రూ.12 లక్షలు సదరు నిధులనుండి ఉపయోగించ నున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఐ.రామయ్య, కౌన్సిల్ సభ్యులు,కమిషనర్ నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి అడ్లూరి కి కృతజ్ఞతలు తెలిపారు.

## హైస్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ సామగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ 10వ తరగతికి చెందిన 25 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్ పంపిణీ చేసి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఆయన సూచిం చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం భూపతి, ఉపాధ్యాయులు జంగిలి అశోక్, స్వామి, వనిత, సుమతి, రాజేంద్రప్రసాద్, భూలక్ష్మి ,ఉదయశ్రీ ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అంగ న్వాడి కేంద్రాన్ని గురువారం జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు. పిల్లలకు సమయానికి భోజనం, ప్రతిరోజు గుడ్లు ఇవ్వాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ గంగామణి,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** సీఎం సహాయ నిధి పథకం నిరుపే దలకు వరమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొ న్నారు.జిల్లా కేంద్రంలోని పురాణీపేటకు చెందిన చిట్యాల జ్యోష్ణకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 25 వేల విలువగల చెక్కును గురువారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్కు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలె శంకర్, క్యాదాసు నవీన్, మహేష్ తదితరులు ఉన్నారు.

## పుష్కరాలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** వచ్చే సంవత్సరం జరిగే పుష్కరాల దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు గురువారం వాల్గొండా గ్రామ గోదావరి పుష్కర ఘాట్ లను సందర్శించి అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పుష్కరాలకు వచ్చే భక్తు లకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అభివృద్ధి పనులు,మరుగు దొడ్లు రోడ్డు నిర్మాణం, భక్తులకు ప్రత్యేక భోజనశాల వంటి సదుపా యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మార్వో శ్రీనివాస్ఎంపీడీవో శ్రీకాంత్,వాల్గొండ సర్పంచ్ వసంత తండా పంచాయతీ సర్పంచ్ సురేందర్,ఆయా గ్రామాల సర్పంచులు తోట శ్రీనివాస్ చిట్యాల లక్ష్మ ణ్, నాయకులు కిరణ్, బాలరాజు ,లక్ష్మ ణ్ ,రాందాస్ ,తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన గుంటి స్వరూప



ప్రజాపక్షం/చొప్పదండి : కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రాను మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబుకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి పట్టణంలో ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించతల పెట్టిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్‌ను ఆహ్వానించారు.

## రసాయన శాస్త్ర ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ : కరీంనగర్ లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల రసనాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హైదరాబాదులోని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు క్యాంపస్ డ్రైవ్ టిఎస్‌కెసి సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేల్ల సంజీవ్, టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్, డ్రగ్ ఇండస్ట్రీ అధికారులు మన్మధరెడ్డి, డివిపి రాజ్ కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ ఔషధాల కంపెనీలలో మంచి సదుపాయాలు ఉన్నాయని, ఉద్యోగులుగా చే రి పరిశోధనల వైపు ఉన్నత చదువులను చదువుతూ ఉత్తమంగా ఎదుగుదలకు అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. పాల్గొన్న విద్యార్థులకు రాతపరీక్ష , ఇంటర్వ్యూలు ని ర్వహించి దాదాపు 18 మంది విద్యార్థులు ఉ ద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర ఉపన్యాసకుడు పి.రాజేష్, ఎ.శంకరయ్య, డాక్టర్ కె.సునీత, ఐ గోపి, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలని, ఆధార్ కార్డు ఉన్న విద్యార్థులకు అవి అప్డేట్ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పర్యటించి ఆధార్ కార్డు ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి పౌరుడు కి ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని,గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధార్ లేకుండా ఎవరు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆధార్ కార్డు లేని వ్యక్తులను గుర్తించి వారికి నూతన ఆధార్ కార్డు జారీ చేయడంతో పాటు ఆధార్ కార్డు సవరణ, అప్ డేట్ కూడా ఎప్పటికప్పుడు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### విబిజి రాం జీ చట్టాన్ని రద్దు చేసి

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



ప్రజాపక్షం/కరీంనగర్ : ఉపాధి కూలీల శ్రమను దోపిడీ చే స్తున్న విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. చంజర్ల గ్రామంలో గురువారం దేవుని గుట్ట దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు వారాలుగా పని చేస్తున్న ఇంత వరకు కూలీలకు వేతనాలు అందలేదని అన్నారు. పని ప్రదేశాలలో భూమి గట్టిగా ఉండటం వల్ల కూలి గిట్టుబాటు కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి కార్మికుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరించారు. గత జాతీయ ఉపాధి హామీ చట్టంలో కార్మికుల సంక్షేమం కోసం ఉన్నటువంటి సౌకర్యాలను ఈ వీబీజీ రాం జి చట్టంలో పూర్తిగా తొలగించి కార్మికులకు నష్టం చేస్తుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 మొదలు కేటాయించి ఈ స్కీమును కొనసాగించింది. కొత్తగా బిజెపి చేసిన చట్టంలో 90 నీళ్ల నుండి 60 కుదించింది. మిగతా 40 నిధులు ఆయా రాష్ట్రాలు భరించాలని చెప్పి ఉపాధి కల్పించే బాధ్యతనుండి క్రమంగా బీజేపీ ప్రభుత్వం తప్పు కుంటుందన్నారు. జిల్లా అధికార యంత్రం వెంటనే పెండింగ్లో ఉన్న కూడి డబ్బులు విడుదల చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బుర్ర రత్నాకర్ గౌడ్, వ్యవసాయ కూలీలు కనకయ్య రాజయ్య లక్ష్మి ఎల్లమ్మ రాయమల్లు విజయ కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి పట్టణ కేంద్రంలోని శుక్రవారం వారసంత నిర్వహించే స్థలంలో 2022లో రూ. 12 లక్షల మున్సిపల్ నిధులను వెచ్చించి 12 షెడ్లను నిర్మించిన వాటిని సద్వినియోగం చేయాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అ భిన్నంగా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తుంది. మున్సిపల్ నిధులు లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలేశారు. లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వినియోగించి నిర్మించిన షెడ్లను నిరుపయోగంగా మారినా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. షెడ్లపై విస్తృత ప్రచారం నిర్వహించకపోవడం, ప్రధాన రహదారిపై స్ట్రీట్ వెండర్స్ అమ్మకాలు జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాలతో షెడ్లు నిరుపయోగంగా మారాయి. వారసంత నిర్వహించే రోజు సైతం వాటిని వినియోగించిన దాఖలాలు లేవు. ప్రజాధనంతో నిర్మించిన అధికారులు ప్రజాప్రతినిధులు వాటిపై దృష్టి సారించకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, కొత్తపాలకవర్గం అక్కడ నిర్మించిన షెడ్లల్లోకి వీధి వ్యాపారులను తరలించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ టి.మనోహార్‌ను వివరణ కోరగా షెడ్ల నిర్వహణ బాధ్యత వారసంత గుత్తేదారు పరిధిలో ఉందని తెలిపారు.

**నిర్మించిన షెడ్లకు వీధి వ్యాపారులను తరలించాలి**

తాడూరి శివకృష్ణ, బిజెపి నాయకుడు వీధి వ్యాపారుల కోసం నిర్మించిన షెడ్లకు వారిని తరలించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలి.

## ఉద్యోగం కల్పించి ఆదుకోండి..!




ప్రజాపక్షం/గంగాధర : కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ తనకు ఉద్యోగం కల్పించాలని అధికారులను వేడుకుంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. ఏళ్లుగా అధికారులు చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని వాపోతున్నాడు. దిక్కుతోచని స్థితిలో బతుకుతున్నానని, తనకు చావే శరణ్యమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నరేష్ తల్లిదండ్రులు వృద్ధులుగా పనిచేయని స్థితిలో ఉండగా పూటగడవడం లేదని చెప్పుకొచ్చాడు. వికలాంగుడు ఓదెల నరేష్ 2016 నుంచి ఇప్పటి వరకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేశానని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అతని కుటుంబం రోడ్డు పాలయ్యిందని తెలిపారు. 2015 నుంచి ఇప్పటికీ అనేక డిపార్ట్‌మెంట్లలో వందలాది దరఖాస్తులు ఉన్నా తనను ఎవరూ పటించుకోకుండా బుట్టదాఖలు చేశారని వాపోయాడు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలకంగా పనిచేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తనను పట్టించుకుని ఉద్యోగం కల్పిస్తే తన కుటుంబం రోడ్డు పాలు కాకుండా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. డిగ్రీ, ఐటిఐ వరకు చదువుకున్నానని, అనేక రకాల పోటీ పరీక్షలు రాసినా విజయం దక్కలేదని కన్నీరు మున్నీరు అయ్యాడు. వేములవాడ, కొండగట్టు దేవస్థానంలో చాలా దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తనకు ఏదైనా ఉద్యోగం అవకాశం కల్పించాలని వేడుకుంటున్నాడు.

## ప్రతిమ డాక్టర్ నూకల శ్రీనివాస్‌కు అవార్డు సత్కారం



ప్రజాపక్షం/కొత్తపల్లి : నగునూరు ప్రతిమ వైద్య కళాశాలలో ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న నూకల శ్రీనివాస్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ నిర్వహించిన ఐఓఏసిఓఎన్2025 సదస్సులో కన్సల్టెంట్ విభాగంలో బెస్ట్ పేపర్ అవార్డును ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిమ యాజమాన్యం ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ ఇజ్రాయిల్, సిఎవో రామచందర్ రావు, రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సివిఎ ప్రసాద్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ కళ్యాణ్ చక్రవర్తి, హెచ్ఒడి ఆఫ్ ఆర్థోపెడిక్ డాక్టర్ మోతీలాల్, హెచ్ఒడి ఆఫ్ అనస్థీషియా డాక్టర్ నిఖిల్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ వరుణ్ కృష్ణ, డాక్టర్ అభిలాష్, డాక్టర్ నరేష్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ తిరుపతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ రావు, వైద్య విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులున్నారు.

## సాయిబాబ ఆలయ తృతీయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/చొప్పదండి : చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయ తృతీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర సంకీర్తన, పల్లకి సేవ, అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్యతో పాటు అన్ని వార్డుల కౌన్సిలర్లను ఆలయ ట్రస్టు కమిటీ సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోలి రాజయ్య, దండె లింగన్న, దూస రాము, కటకం మల్లిఖార్జున్, కొల్లూరి ఆనందం, కటకం మల్లిఖార్జున్, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, గుర్రం చంద్రారెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మి నర్సయ్య, పిట్టల లచ్చన్న, బ్రాహ్మణపల్లి నాగరాజు చారి, గుర్రం రవీందర్ రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, రాజన్న, తాటికొండ మారుతి, సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, కటకం రమాదేవి, బ్రాహ్మణపెల్లి లత, వెంగళ భారతి, కొత్తపెల్లి మంజుల, తాటికొండ స్వప్న, తదితరులున్నారు.

## లైన్‌మెన్ దివస్ సందర్భంగా విద్యుత్ కార్మికులకు సన్మానం

ప్రజాపక్షం/చొప్పదండి : భారత లైన్‌మెన్ దివస్ సందర్భంగా చొప్పదండి టౌన్ విద్యుత్ సెక్షన్‌లో విద్యుత్ కార్మికులను సన్మానించారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ సూచనలతో డివిజన్, సెక్షన్ స్థాయిలో ఓఅండ్ఓ విద్యుత్ కార్మికులను అభినందించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సెక్షన్ ఏఈ చంద్రయ్య సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉద్యోగులను శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎల్ఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ కె.బ్రహ్మానందం, లైన్‌మెన్ నాగభూషణం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల తరఫున సిఎండి, ఎస్ఇ, డిఈ, ఏడిఈ, ఏఈలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మానేరు విద్యార్థులు




ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో ఈ నెల 7 నుంచి 9 వరకు జరగనున్న 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 14 సాఫ్ట్‌బాల్ బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల పిఈటి సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో రాణించిన సాయి దీపక్, అక్షితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతరెడ్డితో పాటు ప్రిన్సిపల్ సరితారెడ్డి, వైస్ ప్రిన్సిపల్, ఇంచార్జిలు, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## కలెక్టర్‌ను కలిసిన మేయర్, డిప్యూటీ మేయర్

ప్రజాపక్షం/కరీంనగర్ : కరీంనగర్ మున్సిప ల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై.సునీల్ రావు గురువారం కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అంశాలపై చర్చించారు.

## మహిళ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/తలమడుగు: ఈ నెల 8న ఆదిలాబాద్ జిల్లా మావల మండలం కుమ్రం భీం కాలనీలో నిర్వహించనున్న మహిళ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని తుడుం దెబ్బ ఆదిలాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్ కోరారు. గురువారం తలమడుగు మండలం ఝరి గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడం భుజంగరావు, మాజీ ఎంపిటీసీ పెందూర్ దివ్య, ఉపసర్పంచ్ కుమ్ర శంకర్, గోడం జంగుబాయి, సీడాం లక్ష్మీ బాయి, సిడాం లలితాబాయి, కనక భీంబాయి, గోడం శంభు పాల్గొన్నారు.

## సౌహార్ద్రతకు ప్రతీక ఇఫ్తార్ విందు

### మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగీర్



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : రంజాన్ మాసం ఆధ్యాత్మికత, దానం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగీర్ పేర్కొన్నారు. గురువారం కాగజ్ నగర్ పట్టణం తొమ్మిదొ వార్డులోని కౌసర్ మసీదు ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకుడు యూసుఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు దావత్ ఎ ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దస్తగీర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపవాస దీక్షాపరులతో కలిసి విందులో పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మగ్రిబ్ ప్రార్థనల అనంతరం ఉపవాసం ఉన్న వారికి ఇఫ్తార్ విందు, భోజన సౌకర్యం కల్పించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముహమ్మద్ షబ్బీర్, మైనారిటీ నాయకులు సయ్యద్ హాజీ, అబ్దుల్ మతీన్, ఆసిఫ్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాపక్షం/ జన్నారం : గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ జక్కు సుష్మా సూచించారు. గురువారం జన్నారం మండలంలోని పోనకల్ గ్రామం మూడవ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న ఆహార పదార్థాలు, నిర్వహణ పుస్తకాలను సర్పంచ్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో కూడిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి కేంద్రం పనితీరుపై ఆరా తీశారు.ఈవో రాహుల్, సమగ్ర శిశు అభివృద్ధి పథకం పర్యవేక్షకురాలు కవిత పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణళికలో భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్: అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నాదని ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక'పై మండల, జిల్లా స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగుపరచడం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల క్రోడీకరణ, అర్హుల ఎంపికలో పారదర్శకతతో నిర్వహించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, జడ్పీసీఈఓ రవీందర్ పాల్గొన్నారు.

## గ్రామ పాలనపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/ జన్నారం : గ్రామ పంచాయతీ పనితీరు, పాలనా విధానంపై విద్యార్థులు ప్రత్యక్షంగా అవగాహన పెంపొందించుకోవాలని సర్పంచ్ పేరం శ్రీనివాస్ సూచించారు. గురువారం జన్నారం మండలం కామన్‌పల్లి గ్రామ పంచాయతీని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులతో సమావేశమై గ్రామాభివృద్ధి పనులు, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల నిర్మాణం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ షెరీన్ ఖాన్ మార్గనిర్దేశంలో నిర్వహించిన ఈ పర్యటనలో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సర్పంచ్ సమాధానాలిచ్చారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంతో పాటు హోలీ సంబరాల్లో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు.ఉపాధ్యాయులు అమీర్ అలీ, కృష్ణ, చందన పాల్గొన్నారు.

## గని కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిఐటియు బ్రాంచ్ నాయకులు చంద్రశేఖర్




ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : గనులలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సిఐటియు బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ లోని ఆర్కే న్యూటెక్ గని మేనేజర్ కూరపాటి శ్రీనివాస్‌కు కార్మికులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. గత రెండు రోజులుగా గని సమస్యలపై కార్మికుల నుంచి సేకరించిన సంతకాల ప్రతులను మేనేజర్‌కు సమర్పించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ కోల్ కట్టర్ సపోర్ట్ మెన్లకు నాణ్యమైన బిట్లు అందించాలని, రీకండీషన్ డ్రిల్ రాడ్లు వాడకుండా చూడాలని కోరారు. పర్మినెంట్ కార్మికుల స్థానంలో యాక్టింగ్ వారిని ఎక్కువగా నియమించడం వల్ల పని ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భంలోకి వెళ్లే కార్మికులకు శుద్ధీకరించిన నీటిని (ఆర్వో వాటర్) సరఫరా చేయాలని, క్యాంటీన్, బంకర్ చైర్మన్ వంటి విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం షార్ట్ ఫైర్లకు కేబుల్స్ అందించాలని, మైన్ ఆవరణలో ఉన్న కుక్కలను తరలించాలని కోరారు. ఎన్నికల కాలపరిమితి ముగిసినందున అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు జె. వెంకటేష్, అశోక్, అభిలాష్ పాల్గొన్నారు.

## దరోగపల్లి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాపక్షం/ పెంచికలపేట్ : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ నాయకుడు బొట్టుపల్లి హరీష్ పేర్కొన్నారు. పెంచికలపేట్ మండలంలోని దరోగపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ఆయన గురువారం స్వచ్ఛందంగా తొలగించారు. దరోగపల్లి బస్టాండ్ మెయిన్ రోడ్డు నుండి గ్రామ ప్రవేశం వరకు రహదారి పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ రమేష్ పాల్గొన్నారు.



## అదృశ్యమైన విద్యార్థి ఆచూకీ లభ్యం

ప్రజాపక్షం / చెన్నూరు : చెన్నూరు మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో అదృశ్యమైన విద్యార్థి ఆచూకీ లభించడంతో ఉత్కంఠకు తెరపడింది. పాఠశాల సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కరీంనగర్ లోని బంధువుల ఇంట్లో జరుగుతున్న జన్మదిన వేడుకలకు విద్యార్థి వెళ్లినట్లు నిర్ధారణ అయింది. బంధువులు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో కుటుంబసభ్యులు, పాఠశాల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థి కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం పాఠశాల ఆవరణలోని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం విద్యార్థి కరీంనగర్‌లో ఉన్నట్లు తెలియడంతో, సిబ్బంది అక్కడికి వెళ్లి విద్యార్థిని తీసుకువచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. అయితే విద్యార్థి పాఠశాల నుంచి బయటకు వెళ్లిన విషయం సిబ్బందికి తెలియకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## శాంతి భద్రతలకు సహకరించాలి

### ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్

ప్రజాపక్షం/ఉట్నూర్: గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు సహకరించాలని ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్ కోరారు. గురువారం ఉట్నూర్ మండలం యెంధా గ్రామంలో ఉట్నూర్ ఎస్సై విజయ్, ఇంద్రవెల్లి ఎస్సై సాయన్న, నార్నూర్ ఎస్సై సాయి, 18 మంది పోలీసు సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేశారు. 10 లీటర్ల గుడుంబా పట్టుకొని ఇద్దరిపైఈ కేసు నమోదు చేశారు. నెంబర్ ప్లేట్లు లేని ఐదు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సిఐ ఎం ప్రసాద్ గ్రామస్తులతో సమావేశమై మాట్లాడుతూ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని అన్నారు. ప్రజల రక్షణ కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైన రాహుల్‌కు సన్మానం

ప్రజాపక్షం/ఉట్నూర్: ఉట్నూర్ మండలం శ్యామ్ నాయక్ తండాకు చెందిన గిరిజన యువకుడు పవర్ రాహుల్ గ్రూప్3 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఉట్నూర్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుం ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన కొత్త ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా జిల్లా కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సిసిటివి కెమెరాల ఏర్పాటు

### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్: జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలా కొనసాగించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా అందజేసిన కెమెరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, డాక్టర్ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా విధులను నిర్వర్తిస్తుందని, 24 గంటలు పర్యవేక్షణతో దొంగతనాలను నేరాలను, ఘోరాలను అరికట్టవచ్చని ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్‌కుమార్, కె నాగరాజు, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ సతీష్, కార్యదర్శి డాక్టర్ కే. వెంకటరెడ్డి, డాక్టర్లు రంజిత్, దీపక్ పుష్కర్, విజయ సారథి, వెంకటేష్, రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఘాట్ల పరిశీలన

ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం : వచ్చే సంవత్సరం జులైలో జరగబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా మెట్పల్లి డీఎస్పీ ఏ. రాములు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి కొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, ఫకీర్పూర్, వేములకుర్తి గ్రామాల్లో ఉన్న గోదావరి పుష్కర ఘాట్లను డి.ఎస్.పి పరిశీలించారు. తహసిల్దార్ వరప్రసాద్, ఎస్సై జి. నవీన్ కుమార్ తో ఘాట్ల పరిస్థితులను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు.వారి వెంట రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా విద్యార్థులు మంచి ప్రయోజనాలు

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల నందు కెరీర్ గైడెన్స్ మరియు ఉపాధి కల్పనా కార్డ్ నమోదు కార్యక్రమము గురువారం నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సత్యమ్మ పాల్గొన్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సత్యమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఎంప్లాయిమెంట్ కార్డు ద్వారా అనేక రకాలుగా లభించే ప్రయోజనాలు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలను, వాటి సాధనకు ప్రణాళిక బద్ధమైన శిక్షణ ఏ విధంగా కొనసాగించాలి అనే అంశంపై ప్రసంగించడం జరిగిందని విద్యార్థులకు పలు సూచనలు చేసినట్లు ఉపాధి కల్పన అధికారి తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్ చేయబడును. కాబట్టి అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి తెలిపారు. అనంతరం ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకున్న విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ధృవపత్రాలను జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.సత్యమ్మ అందజేశారు.

## క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని చిక్లీ గ్రామంలో నిర్వహిస్తున్న ఛాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా ఎస్సై రాజశేఖర్, సర్పంచ్ భూమన్న, ఉపసర్పంచ్ సతీష్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా పెడదారి పట్టకుండా క్రీడా మార్గాలను ఎంచుకోవడానికి ఆసక్తి చూపాలని ప్రారంభించినట్లు ఛాలెంజ్ యువత సభ్యులు తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.సర్పంచ్ భూమన్న, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ నవీన్, షబ్బీర్, నరేష్ ఛాలెంజర్ టోర్నమెంట్ ఆర్గనైజర్ అశోక్, శివకుమార్, ప్రనేష్, విజయ్, అఖిలేష్, మున్నా, కెఎల్ఆర్ డిఫెన్స్ అకాడమీ సంతోష్, భజరంగ్ బిర్యానీ పాయింట్ శ్రీనివాస్ పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**ప్రజాపక్షం/బాల్కొండః** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ ఈఈ రాకేష్, ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ బట్టు రాజేశ్వర్‌లతో కలిసి తనిఖీ చేశారు. ఆ తర్వాత మధ్యలో ఆగిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణం పరిశీలించి పనిని సంబంధిత కాంట్రాక్టర్‌ను సంప్రదించి సత్వరమే పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెగ్రిగేషన్ యార్డ్ కోసం శంకుస్థాపన

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పల్లె( హరిపూర్) గ్రామానికి ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి చిన్నారెడ్డి చొరవతో పల్లె గ్రామానికి సెగ్రికేషన్ యాడ్ నర్సరీ మంజూరు చేయించారు. గురువారం గ్రామసర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ బాలే శివాజీ భూమి పూజ చేశారు. ఉపసర్పంచ్ ఎస్ రవి, ఇన్‌చార్జి సెక్రటరీ లోక హరీష్‌రెడ్డి, టిఎ కృష్ణవేణి, ఈసీ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, నితిన్ రాజు, లింబాద్రి గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ ప్రారంభం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఇంఛార్జి ఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఎల్. రమాదేవి వేసవి కాలంలో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.దేవస్థానం వేరుగు నుండి,దాతల సహకారంతో అంజన్నను దర్శించుకొనే భక్తులకు ఆలయం లో మజ్జిగ అందజేయనున్నట్లు తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించిన పరిచారిక పోస్టుల పరీక్షల్లో ఉత్తీర్ణులైన టి .హరికృష్ణ ప్రసాద్, అరుణకుమార్, టి.గోపి ఆలయపరిచారికులుగా నియమిస్తూ వారికి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిహరనాద్, పర్యవేక్షకులుచంద్రశేఖర్,ఆలయ అర్చకులు,వేద పండితులు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత

### మంచిర్యాల శుభ్రతను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / నస్పూర్ :** పారిశుద్ధ్య నిర్వహణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నస్పూర్ 32వ డివిజన్‌లో మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 99 రోజుల్లో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా అమలు చేస్తామని, ఇందుకోసం ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మున్సిపాలిటీలు, పంచాయతీ లతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ ధ్రువపత్రాల ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించాలని, రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తీగల్ పహాడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను, నస్పూర్ లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును కలెక్టర్ సందర్శించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలి



**ప్రజాపక్షం/ హాజీపూర్ :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డివిజన్లలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నగర మేయర్ పెంట రాజయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న శుభ్రత పనులు, చెత్త తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజీ వ్యవస్థను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్దేశించిన గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజేందర్, ఏఈ ఏలిన, డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ శంకర్ పాల్గొన్నారు.

# పోటీల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి

### హైకోర్టు న్యాయవాది గట్టు కుమార్ కార్తిక్




**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ వంటి పోటీల నిర్వహణ వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని హైకోర్టు న్యాయవాది గట్టు కుమార్ కార్తిక్ పేర్కొన్నారు. గురువారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి విక్సిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి మాట్లాడుతూ కొమురం భీం జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలల నుండి 60 మందికి పైగా విద్యార్థులు ఈ ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో గెలుపొందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవుతారని, ఆ తర్వాత ముగ్గురు విద్యార్థులు పార్లమెంటులో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అత్యవసర పరిస్థితికి"యాబై సంవత్సరాలుభారత ప్రజాస్వామ్యానికి పాఠాలు అనే అంశంపై ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. లక్ష్మి నరసింహం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ, రిటైర్డ్ మండల విద్యాధికారి వై. శంకరయ్య, కాగజ్‌నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తాళ్ళపెల్లి సురెందర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలువేరు శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి టి. దత్తాత్రేయ, కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ జనార్ధన్, అధ్యాపకులు ఎం. రాజేశ్వర్, డాక్టర్ ఇ. శారద, డాక్టర్ వి. దేవెందర్, వెంకటేశం, క్రిష్ణవేణి, రోజ్ మేరి, శాంభవి, సానియా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి దత్తరామ్

**ప్రజాపక్షం/ కేరమేరి :** ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు ఉన్న కూలీలందరూ పనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఓ) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడి) దత్తరామ్ సూచించారు. గురువారం కేరమేరి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ సిసిటి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో కూలీల హాజరును స్వయంగా నమోదు చేయడంతో పాటు సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కూలీలు సమయం వృథా చేయకుండా పనులు నిర్వహించాలని, కొలతల ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని వివరించారు. వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు అర్వింద్, మహేందర్ పాల్గొన్నారు.



## టాలెంట్ టెస్ట్‌లతో పరీక్షల భయం దూరం

### జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

**ప్రజాపక్షం/హాజీపూర్ :** విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌ల ద్వారా పరీక్షల భయాన్ని పోగొట్టుకుని పదో తరగతి బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఒ) యాదయ్య సూచించారు. గురువారం హాజీపూర్ మండలంలోని ముల్కల్ల ఉన్నత పాఠశాలలో యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థుల కోసం ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని యాదయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేశం, ఉపాధ్యాయులు, యుఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఏటా పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** పాఠశాలల్లో ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిర్పూర్ కాగితం మిల్లు (ఎస్‌పిఎం) జనరల్ మేనేజర్ గిరి పేర్కొన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బట్ పెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పర్శ్ సొసైటీ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పర్శ్ సొసైటీ మేనేజర్ రేవతి, సభ్యులు సుశీల, సీనియర్ ఉపాధ్యాయులు తుడూరు నాగేశ్వరరావు, కవిత, శాంతి కుమార్, ఆనంద్ బాబు, అబ్దుల్ రహూఫ్, నర్మదా, విజయలక్ష్మి , కమాలుద్దీన్, నాగేందర్, సత్యనారాయణ, గౌడ్, అన్నపూర్ణ, కుమార్, రాహుల్, శిల్పం, శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## శనగ పంటపై అవగాహన

**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండలంలోని కుమారి క్లస్టర్ పరిధిలో జిల్లా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ మోహన్ దాస్,ఎ.ఆర్.ఓ ఆధ్వర్యంలో గురువారం శనగ పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు పంటలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి కావలసిన సూచనలు సలహాలు,వ్యవసాయ శాఖ వారితో తెలుసుకొని పంటలపై చీడపీడల నివారణకు చర్యలు తీసుకొని అధిక దిగుబడిని సాధించాలని సూచించారు.ఈ క్యాక్రమంలో మండల ఏవో కృష్ణవేణి,క్లస్టర్ ఏఈఓ సంకీర్తన,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శుంకుస్థాపన

**ప్రజాపక్షం/తానూర్ :** ఎమ్మెల్యే రామారావు పాటిల్ సహకారంతో మంజూరైన రూ.12 లక్షల నిధులతో బొంద్రట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం సర్పంచ్ రవీందర్ పాటిల్ సిందే,ఉప సర్పంచ్ శివప్రసాద్,వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,సెక్రెటరీ,ఏఈ శంకర్,నాయకులు నాగేందర్ పటేల్ గ్రామస్థులు పాల్గొని,భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యేకు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కోలూర్ గ్రామంలో ఏళ్లనాటి చేతి పంపునకు మోక్షం

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని కోలూర్ గ్రామ బస్టాండ్ సమిపంలో మంచినీటి సమస్యకు గురువారం నూతన పాలకవర్గం పరిష్కారం చూపింది.నిరుపయోగంగా ఉన్న చేతి పంపును నూతన సర్పంచ్ బోడ్కే మాధవరావు ప్రత్యేక చొరవతో మరమ్మతు చేయించారు.దీంతో గ్రామస్థుల తాగునీటి కష్టాలు తీరాయి.ప్రజల దాహం తీర్చిన ప్రజాప్రతినిధులపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్,పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డి,కారోబారి నర్సారెడ్డి,పోతన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు.ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ వంటి సామగ్రి ధరలు మరియు వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు.ఈ పరిశీలనలో హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్, మెట్పల్లి ఎంపీడీవో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రాథమిక చదవు నైపుణ్యాలు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి లోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువుతున్న తీరును స్వయంగా పరీక్షించి 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించి ప్రధానోపాధ్యాయురాలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోసారి సారి పాఠశాల సదర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేసి బోధనలో నాణ్యతను పెంచాలని, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని సాతారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సైదు మేఘన అనే యువతి వివాహానికి మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యాపకులు సిరిపురం మహేష్ సుప్రజ దంపతులు చేయూతనందించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువే విద్యార్థిని వివాహం అని తెలుసుకుని పుస్తె మట్టెలు అందించి అండగా నిలువగా గ్రామస్తులు మహేష్ సుప్రజ దంపతులను అభినందించారు.రాజేష్ ,గంగాధర్ తదితరులున్నారు.

# పది విద్యార్థులు ఒత్తిడిని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

### మంజులాపూర్ పాఠశాలలో డాక్టర్ వెల్మల మధు ఆధ్వర్యంలో 'మోటివేషనల్ క్లాస్'



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా,ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని వృక్ష శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెల్మల మధు పిలుపునిచ్చారు.గురువారం నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు(మోటివేషనల్ క్లాస్) నిర్వహించారు.పరీక్షల్లో మెలకువలు,అధిక మార్కులు సాధన ఈ సందర్భంగా డాక్టర్ మధు విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై కీలక సూచనలు చేశారు.పరీక్షా పత్రాన్ని అందుకున్న తర్వాత కంగారు పడకుండా కనీసం మూడు సార్లు క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలని,ఆ తర్వాతే జవాబులు రాయడం ప్రారంభించాలని సూచించారు.జవాబులు రాసేటప్పుడు స్పష్టత ఉండాలని,సమయపాలన పాటిస్తూ అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలని తెలిపారు.పరీక్ష ముగిసే లోపు రాసిన జవాబులన్నింటినీ ఒకసారి సరిచూసుకోవడం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యంమితాహారం ముఖ్యం చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని ఆయన విద్యార్థులకు హితవు పలికారు.పరీక్షల సమయంలో తేలికగా జీర్ణమయ్యే శాఖాహార మిత భోజనం తీసుకోవాలని,దీనివల్ల ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు.సరైన నిద్ర,ప్రశాంతమైన మనస్సుతో పరీక్షలు రాస్తే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. పాల్గొన్న ఉపాధ్యాయ బృందం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ..విద్యార్థులకు ఇటువంటి సదస్సులు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చట్ల శ్రీనివాస్,సురేందర్,మోరే శ్రీనివాస్,మసియుద్దీన్,ఆశా కిరణ్,విద్యారాణి,ముత్తన్న,రాజ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/బోధన్:** పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పరీక్ష కేంద్రాల్లో అందుబాటుల ఉన్న తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయా..? లేదా అని గమనించారు. పలు కేంద్రాలలో లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. బోధన్ పట్టణంలోని అన్నీ పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి తనకు వివరాలు తెలియచేయాలని డీఐఈఓ రవి కుమార్‌ను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరూ కూడా సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకుండా, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పక్కగా పరీక్షలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్ రవిందర్ తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయం అమలుపై అవగాహన



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో నేషనల్ మిషన్ నేచరల్ ఫార్మింగ్ ఎంఎంఎఫ్ కార్యక్రమం కింద మండలంలోని శెట్పల్లి గ్రామంలోని మహిళా భవనలో ప్రకృతి వ్యవసాయం అమలుపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు భూసార పరీక్ష పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, జీవామృతం, బీజామృతం తయారీ విధానం, మల్చింగ్ పద్ధతులు, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే మార్గాలు, నేల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఏవో హరీష్ కుమార్ మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా నేల సారాన్ని పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపర్చవచ్చని తెలిపారు. రైతులు ఎన్ఎంఎన్ఎఫ్ పథకం ద్వారా అందించే శిక్షణలు, సాంకేతిక సలహాలను వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచ్ పెగడ విజయ్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో హరీష్ కుమార్, శెట్పల్లి గ్రామ సర్పంచ్ విజయ్, శెట్పల్లి ఎఈఓ మహేష్, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

### కలెక్టర్ కె. హరిత

**ప్రజా పక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలో 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అధికారులు, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక ప్రత్యేక కార్యాచరణపై ఆమె జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలపై ఈ నెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యక్రమం ప్రధానంగా పది అంశాలపై కొనసాగుతుందని వివరించారు. మార్చి 6 నుండి 15 వరకు గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలని ఆదేశించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, విద్య, క్రీడలు, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఐటిడి ఆధ్వర్యంలో అవగాహన

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న బోథ్,కుంటాల,మేడిగూడ,మడగూడా,లఖంపూర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినిలకు గురువారం ఐటిడిఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా న్యాయవాది పంద్రం శంకర్ హాజరై మాట్లాడుతూ పదవ తరగతి నుండే పై చదువులు చదువుకోవడానికి కెరీర్ గైడెన్స్ అవగాహన కల్పించడం రానున్న కాలంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులు తీర్చిదిద్దడానికి ఐటిడిఏ ద్వారా ఈ కార్యక్రమాల నిర్వహించడం శుభసూచకమని విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.ఈరోజు నుండే రేపటి టార్గెట్ ని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంచి మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన రోజు మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాయిగూడ ఆశ్రం భాస్కర్,జాత్లర్ల కిషన్ రెడ్డి,బోథ్ ఆశ్రం శంకర్,తోడసం భూమన్న,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 9 మందికి జరిమానా ఇద్దరికి సాధారణ జైలు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఎస్‌హెచ్ఓ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంకెన్ అండ్ డ్రైవ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహించి దొరికిన 11 మందిని కోర్టులో హాజరు పర్చగా 9 మందికి ఒక్కొక్కరికి పది వేల చొప్పున మొత్తం 90 వేల జరిమానా విధించి ఇద్దరికి ఐదు రోజుల సాధారణ జైలు శిక్ష జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ భవ్యశ్రీ జరిమానా శిక్ష విధించారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. వాహనదారులకు మోటారు వెహికిల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమానాలు పెంచిందని జైలు శిక్షలు కూడా పెంచినది వాహనాల ధృవపత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ తెలిపారు.

## 6 నుండి పరిసరాల పరిశుభ్రత

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** ప్రభుత్వ కార్యాలయాల్లో పర్యావరణ పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగానికి కేటాయించగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలను డిపార్ట్‌మెంట్ల వారిగా ఈనెల 6 నుండి 12 వరకు సమర్థవంతంగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ఆదేశించారు. ఈనెల 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కరణ చేయబడుతుందన్నారు.5, 6 వార్డులలో గ్లోబల్ స్కూల్‌లో 11 గంటలకు ప్రారంభించబడుతుందన్నారు.

## నేడు జిల్లాకు రానున్న మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామీణాభివృద్ధి రూరల్ డెవలప్‌మెంట్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం నిజామాబాద్‌కు రానున్నారు. ఉదయం 8.30 కు హైదరాబాద్ ఆర్అండ్‌బి గెస్ట్ నుండి రోడ్డు మార్గం గుండా బయల్దేరి 10.30 జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. సరస్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం విజయలక్ష్మీ గార్డెన్‌లో సెక్యూరిటీ కౌన్సిల్ ప్రోగ్రాం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా అధికారులతో ఐడీఓసీలో సమీక్షా సమావేశం ఒకటి గంటలకు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌కు చేరుకుని మధ్యాహ్న భోజనం అనంతరం హైదరాబాద్ వెళ్లనున్నారు.

## బీసీ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని బీసీ వెల్ఫేర్ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, వసతి సౌకర్యాలు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ గదులు, వంటగది, భోజనశాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులదని పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలలో ఎలాంటి లోపాలు ఉండకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజకుమార్,విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## బ్యాలెన్సింగ్ రిజర్వా యర్‌లో గుర్తు తెలియని మృతదేహం

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయ్యింది. రిజర్వాయర్‌లో చేపలు పట్టే జాలర్లకు మృతదేహం కంట పడడంతో పోలీసులకు సమాచారం అందించారు. రిజర్వాయర్‌లో నీటి ప్రవాహం తగ్గడంతో మృతదేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హన్మకొండ కలెక్టర్‌ను సన్మానించిన మేయర్..

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** ఇటీవల హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్‌ను గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమిషనర్‌గా సేవలు అందిస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా నియామకం కావడం సంతోషంగా ఉందని ప్రజలకు మరింతగా వారి సేవలు అందిస్తారని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగ్జామినర్ ఆఫ్ అకౌ ంట్స జనార్ధన్, సిహెచ్ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఏంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, ఇఇ సంతోష్ బాబు, పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో గురువారం పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయు క్రమంలో ఎలాంటి అనుమతులు లేకుండా అదేగ్రామానికి చెందిన మక్కల నాగరాజు అనే ట్రాక్టర్ డ్రైవర్ మహెంద్ర 475 ట్రాక్టర్ టిఎస్ 03 FC 3917 నెంబరు టిఎస్ 03 FC 3734 గల ట్రాలితో అక్రమంగా ఇసుకను తరలిస్తూండగా పట్టుకోవడం జరిగిందని ఎస్ఐఎ సురేష్ తెలిపారు ఈసంధర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పీచర గ్రామానికి చెందిన ఇద్దరు పంచుల సమక్షంలో పట్టుకొని పంచనామ చేసికేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు .కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టే బుల్ ఎన్ నగేష్,హోమ్ గార్డు తిరుపతి పాల్గొన్నారు.

## యువత దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

**ప్రజాపక్షం/జనగామటౌన్:** యువత దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఫర్ గర్ల్స్‌లో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీలు కళాశాల ప్రిన్సిపల్ డా. జి సంధ్యారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు విద్యార్థులలో పెంపొందించడానికి యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. డీఎస్ వెంకన్న, వేణుగోపాల్‌రావు, ప్రసాద్‌రావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణకుమారి,పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబంధించి రికార్డులను సీపీ పరిశీలించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలనిసిపి తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డిసిపిదార కవిత, కాజీపేట ఎసిపి ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జడ్. పి.హెచ్.ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ కు సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 19.90 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్ పనులను ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ అశోక్ రెడ్డి, మండల నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి ,డాక్టర్ రమేష్, హింగే శ్రీకాంత్ , ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా పరీక్షలకు సిద్ధమవుతున్న టెన్త్ తరగతి విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టెన్త్ విద్యార్థులతో పాటు మిగతా తరగతుల విద్యార్థులు కూడా ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా చూసుకోవాలని, తగినంత నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే పిల్లలకు సమతుల్య ఆహారం ఇవ్వాలని, ఆరోగ్యానికి హానికరమైన జంక్ ఫుడ్ తీసుకోవడం తగ్గించాలని సూచించారు.పరీక్షల సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సరైన విశ్రాంతి తీసుకుంటేనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలరని ఆయన తెలిపారు. ఎండల ప్రభావం నుంచి పిల్లలను రక్షించడం తల్లిదండ్రుల బాధ్యత అని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## వందేమాతరం విజేతలుగా కౌటిల్య విద్యార్థులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వందేమాతరం 15వ సెలబ్రేషన్స్‌ను పురస్కరించుకొని భారత వికాస్ పరిషత్ వారు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వము వంటి పోటీలలో కరీమాబాద్ ప్రాంతానికి చెందిన న్యూ కౌటిల్యాస్ సెయింట్ కామన్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఎం పూర్వజ మౌర్య 9వ, పి యశ్వంత్ 9వ, ఏ హాసిని 10వ ప్రథమ, ఎం సాయి రూపిని 8వ, ఎం ప్రకీర్తి 10వ, కే సహస్త్ర సాయి 9వ ద్వితీయ, కె ప్రవర్ష 10వ, పి లాస్య 8వ, కే మనస్విని 8వ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ వందేమాతరం భారత వికాస్ పరిషత్ వారు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇటీవల పోటీలను నిర్వహించారని, విజేతలకు బుధవారం కాకతీయ యూనివర్సిటీ విసి ఆచార్య కే ప్రతాపరెడ్డి, బివిపి తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు నాగశేకర గుప్త చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ పోటీ ఏదైనా యోగా, టాలెంట్ టెస్టులు, వ్యాసరచన, జ్ఞాపకశక్తి, భగవద్గీత శ్లోకాలు, ఆటల పాటల పోటీలు ఏవైనా తమ పాఠశాల విద్యార్థులు అలవోకగా విజయం సాధిస్తారని విద్యార్థులు కొనియాడారు. కాజీపేట హనుమకొండ వరంగల్ ప్రాంత విద్యార్థులు పోటీలలో పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాలలో బహుమతులను గెలుచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పురవీధుల్లో వెంకటేశ్వర స్వామి రథోత్సవం..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన వెంకటేశ్వరస్వామి సహిత పద్మవతి అలివేలు మంగ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రథోత్సవం నిర్వహించారు.రథోత్సవంలో భాగంగా ఉదయం బలిహర,తీర్థ ప్రపాద గోష్ట కార్యక్రమం నిర్వహించారు.ఆనంతరం గ్రామంలోని పురవీధుల్లో శేష వాహనంపై ఊరేగించారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ అధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేసట్టారు.ఈ కార్యక్రమాల్లో వివిధ రకాల దేవతామూర్తుల వేషధారణ,మహిళల బోనాలు,కోలాటాలు,డప్పుచప్పుళ్లు భక్తులను ఆకట్టుకుంది.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి,ఈవో వెంకటరావు,ప్రధాన అర్చకులు నందనాచార్యులు,రాంబాబు,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ ,ఉప సర్పంచ్ కాస యాకయ్య,వార్డు మెంబర్ శేరు గోపి,అనుమాండ్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## యావత్ భారత దేశం మోదీ నామ స్మరణ

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఇరాన్, అమెరియా మధ్య ఉద్రిక్తతలు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న వేళ, యుద్ధ వాతావరణంలో చిక్కుకున్న భారత పౌరులను స్వదేశానికి రప్పించడంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు మోడీ అనే నినాదాలు వినిపిస్తున్నాయి. ఇరాన్ ప్రాంతంలో పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఉన్నత విద్య, ఉపాధి కోసం అక్కడికి వెళ్ళి భారతీయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి భారత పౌరుడి భద్రతలకు ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు సురక్షితంగా స్వదేశానికి చేసుకునేలా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దౌత్యపరమైన చర్యలు, సమన్వయ కృషి దేశ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. విదేశాంగ శాఖ ఆద్వర్యంలో జరిగిన రక్షణ చర్యలు వేగవంతంగా అమలు కావడంతో అనేక మంది భారతీయులు సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. ప్రపంచ రాజకీయాల్లో క్లిష్ట సమయాల్లో చాణక్య నీతిని అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మోడీ ప్రభుత్వం మరోసారి తన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శించిందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని అన్ని వర్గాలు, అన్ని మతాల ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. దేశ ప్రయోజనాలను కాపాడడంలో రాజనీతి, దౌత్యం, మానవత్వం అనే మూడు మూలాధారాలను సమన్వయపరిచిన తీరు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రతే తమ మొదటి ప్రాధాన్యమని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ నాయకత్వంపై విశ్వాసం మరింత బలపడిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఇండియా-యుఎస్ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దు

**ప్రజాపక్షం/వరంగల్ :** కేంద్ర ప్రభుత్వాం ఇండియాయూఎస్ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, కుసుంబ బాబూరావు, ఓదెల రాజయ్య, మైదం పాణి అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా సమావేశం సుధమల భాస్కర్ అధ్యక్షత నగరంలోని ఓంకార్ భవన్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1 నుండి 9 వరకు గ్రామాలలో సభలు, మార్చి 10 నుంచి ఏప్రిల్ 13 వరకు జిల్లా వ్యాప్తంగా మహాపంచాయత్‌లు, 9వ తేదీన మచ్చాపూర్ సెంటర్లో జరుగు కార్యక్రమంలో జయప్రదం చేయాలన్నారు. ఇండియాయూఎస్ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దని, విద్యుత్ బిల్లును తిరస్కరించాలని, విత్తన బిల్లు, నాలుగు కార్మిక కోడ్‌లు, వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు, ఎంఎస్పీ సి2.5 శాతం కోసం చట్టపరమైన హామీ, రుణ మాఫీ, భూసేకరణ చట్టం2013 అమలు వంటి ప్రధాన డిమాండ్లు సాధించే వరకు స్వతంత్ర పోరాటాలను, అలాగే కార్మిక సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలను తీవ్రతరం చేయాలన్నారు.

## సేవాభావాన్ని చాటుకున్న సర్పంచ్ అనిత నర్సింగరావు



**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన సర్పంచ్ మరిజే అనిత నర్సింగరావు గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలోని పేదింటి ఆడపిల్లల వివాహలకు సహాయ సహకారాలు అందించడం కోసం వినూత్నంగా ఆలోచిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. తనకు వచ్చే నెలసరి సర్పంచ్ వేతనాన్ని గ్రామంలోని ఆడపడుచుల వివాహానికి సహాయంగా గురువారం అదే పీచర గ్రామానికి చెందిన మరిజే రజితలక్ష్మణ్ దంపతుల కుమార్తె వైష్ణవి వివాహం నరేష్ తో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై రూ.5,016 లను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో ముందుకు వచ్చి పేద కుటుంబాలకు అండగా నిలువడం గొప్ప విషయమని గ్రామ పెద్దలు, స్థానికులే కాకుండా మండల ప్రజలు సైతం అభినందిస్తూ వారి సేవా స్ఫూర్తిని ప్రశంశిస్తున్నారు.గ్రామ అభివృద్ధితో పాటు అనునిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ మండలంలో ఆదర్శ ప్రజా ప్రతినిధిగా కొనియాడబడుతున్నారు.